# ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే

వేమూరి రాధాకృష్ణ

ఎమెస్కో

# విషయసూచిక


1. నారా చంద్రబాబునాయుడు 1
2. కేసీఆర్ 14
3. రాఘవులు, నారాయణ 19
4. వెంకయ్యనాయుడు 26
5. జయప్రకాష్ నారాయణ 29
6. దగ్గుపాటి పురంధరేశ్వరి 33
7. అసదుద్దీన్ ఒవైసీ 37
8. ఉండవల్లి అరుణ్‌కుమార్ 41
9. సంధ్య 45
10. ప్రొఫెసర్ కోదండరాం 48
11. సునీతా కృష్ణన్ 55
12. డాక్టర్ సమరం 61
13. కంచ ఐలయ్య 67
14. హరగోపాల్ 71
15. కొండా లక్ష్మణ బాపూజీ 76
16. మందకృష్ణ మాదిగ 80
17. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి 84
18. సంజయ్ బారు 89
19. వరప్రసాద రెడ్డి 92
20. గ్రంధి మల్లికార్జునరావు 96
21. మోహన్ రెడ్డి 100
22. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి 109
23. అరవిందరావు 113
24. ఐవీ సుబ్బారావు 117
25. సి. నారాయణరెడ్డి 119
26. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 122
27. రావూరి భరద్వాజ 126
28. గొల్లపూడి మారుతీరావు 129
29. గద్దర్ 136
30. ప్రజాకవి అందెశ్రీ 138
31. యండమూరి వీరేంద్రనాథ్ 141
32. డా॥ బి.వి.పట్టాభిరామ్ 145
33. పుల్లెల గోపీచంద్ – సైనా నెహ్వాల్ 151
34. గరికపాటి నరసింహారావు 155
35. అక్కినేని నాగేశ్వరరావు 161
36. కైకాల సత్యన్నారాయణ 167
37. వి.బి. రాజేంద్రప్రసాద్ 171
38. రామానాయుడు 174
39. రావు బాలసరస్వతి 177
40. కృష్ణ–విజయనిర్మల 180
41. రావికొండలరావు 188
42. దాసరి నారాయణరావు 192
43. చిరంజీవి 195
44. మోహన్‌బాబు 202
45. కమల్‌హాసన్ 208
46. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 214
47. వాణీ జయరామ్ 217
48. జయసుధ 221
49. రాజమౌళి 225
50. నాగార్జున 231
51. రామ్‌చరణ్ 236
52. జూనియర్ ఎన్టీఆర్ 243
53. మహేష్‌బాబు 249
54. అనుష్క 255
55. ప్రకాష్ రాజ్ 261
56. నారాయణ మూర్తి 267
57. సిరివెన్నెల సీతారామశాస్త్రి 270
58. జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు 273
59. రామ్ గోపాల్ వర్మ 278
60. ఎస్.పి శైలజ 284
61. దగ్గుబాటి సురేష్‌బాబు 290
62. రోజారమణి– చక్రపాణి 297
63. సుమ 303

ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే చంద్రబాబు,
కాలేజి లైఫ్‌లో మాంఛి సరదా రాయుడే! ఆయన చదువులో ముందుంటూనే,
గ్రూపులూ మెయింటెన్ చేసేవారు! 'తొమ్మిదేళ్ల సీఎం' తొలి రాజకీయాలు...
మొదలైందే వర్సిటీ సైకిల్ స్టాండ్‌లో! పెళ్లిచూపుల్లోనే భువనేశ్వరితో
తన 'సామాన్య కుటుంబం' గురించి చెప్పిన చంద్రబాబు ఏమంటున్నారంటే...

# నారా చంద్రబాబునాయుడు

---

ఆర్కే : చంద్రబాబు అంటే చాలా రిజర్వ్‌డ్‌గా ఉంటారు? ఫీలింగ్స్ కనపడనివ్వరు. ఆయనలో అంతర్ముఖం ఉంటుంది. ఫ్రీగా కనిపించరు... అర్థం కారు... ఇలాంటి భావాలు, అభిప్రాయాలున్నాయి. వాటికి భిన్నంగా ఇప్పుడు మీరు మాట్లాడాలి.. ఇదేంటి చంద్రబాబు కొత్తగా ఉన్నారే..! అని వీక్షకులు అనుకోవాలి...

చంద్రబాబు : అంటే నేనిప్పుడు డిఫరెంట్‌గా యాక్ట్ చేయాలన్న మాట!

ఆర్కే : యాక్ట్ చేయమనడం లేదు.. మనసులోంచి మాట్లాడండి.. ఉత్తినే తమాషాకి అంటున్నా.. మీరు 1985కి ముందుండే వారు చూశారా! అలా ఉండండి.. అంతకంటే వెనక్కి వెళ్దాం.. అక్కడి నుంచి మొదలు పెట్టుకుంటూ ప్రస్థానం ఎట్లా సాగిందన్నది మాట్లాడుకుందాం... మీ బాల్యం దగ్గరి నుంచి వద్దాం... మీరు సాదాసీదా కుటుంబం నుంచి వచ్చారు. ఆర్థిక పరమైన ఒడిదుడుకులు అధిగమించుకుంటూ వచ్చారు. అసలు మీ స్కూలు రోజులు ఎలా గడిచాయి?

"జల్సాగా... దిలాసాగా...
ఆ వయసులో చేయాల్సినవన్నీ చేశా...
డిగ్రీలోనే నేను స్టూడెంట్ లీడర్‌ని
వర్సిటీ సైకిల్ షెడ్డే నా రాజకీయ వేదిక
పరీక్షలపుడే చదువు..

"... నేనూ అరక దున్నా...
పొలాల్లో పడుకున్నా..
రైతు వ్యతిరేకి అనేది కొందరి
దుష్ప్రచారం మాత్రమే"



**తానేం చేసినా దొరలా.. బాజాప్తా చేస్తానని అంటున్న తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణవాదాన్ని ఒడుపుగా ఒడిసి పట్టుకుని రాష్ట్ర రాజకీయాలతో ఆడుకుంటున్న కిలాడీ. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు, మరెన్నో పరాజయాలు. ఎన్నో సన్మానాలు, మరెన్నో ఛీత్కారాలు.**

# కేసీఆర్

---

ఆర్కే : మీ ఆరోగ్యం ఇపుడెలా ఉంటోంది?

కేసీఆర్ : ఈమధ్య బాగా మెరుగయ్యింది. పని ఒత్తిడి పెరిగి, మధ్యలో కొంత డిస్టబెన్స్ వస్తోంది.

ఆర్కే : మద్యం మానేసి ఎన్నాళ్లయింది, మానేయాలని ఎందుకు అనిపించింది?

కేసీఆర్ : నిజానికి పెద్దగా తాగేవాడిని కాను. కుటుంబనేపథ్యం, సహచరులు, గొడ్డుచాకిరీ కారణంగా అలవాటైంది. ఆ తర్వాత పెరుగుతున్న ఒత్తిళ్ల వల్ల, ఉద్వేగం వల్ల మోతాదు పెరిగింది. 50 ఏళ్లలో ఎప్పుడూ డాక్టర్‌కు చేయి చూపించలేదు. ఇటీవల మహబూబ్‌నగర్ పోయి వచ్చిన తర్వాత.. నలతగా ఉందంటే డాక్టర్ రక్తపరీక్షలు చేశారు. 'మధుమేహం పెరిగింది, మద్యం మానేయాలి. లేదా బోర్డింగ్ పాస్ తీసుకోడానికి సిద్ధంగా ఉండాలి' అన్నారు. మానేస్తానని చెప్పాను. కంటి శస్త్రచికిత్సకు ఢిల్లీ వెళ్లినపుడు మానేశా. తర్వాత బాగుంది. రెండుముద్దలు ఎక్కువ తింటున్నా, రెండుమాటలు ఎక్కువొస్తున్నాయి.

ఆర్కే : 2004లో కాంగ్రెస్తో ఎందుకు కలిసారు?

కేసీఆర్ : మంచి ప్రశ్న. 2004లో మేం కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయకుంటే నన్ను టీడీపీ ఏజెంటుగా భావిస్తామని కొందరన్నారు. అందుకే కలిశాం. అదే నేను చేసిన అతి పెద్ద తప్పు. ఎన్నికల తర్వాత సోనియా ప్రధాని అవుతారనుకున్నారు. అప్పట్లో నేను సోనియా ఇంట్లో ఉన్నాను. కేబినెట్‌లో చేరే పార్టీల్లో టీఆర్ఎస్‌కూ టిక్ కొట్టారు. తెలంగాణ గురించి తేల్చకుండా ఎలా చేరతామని నేనడిగాను. ఆమె ఒత్తిడితో నేను పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా చేరాను. ఆవిడ.. 'మిస్టర్ రావు, ఐ అండర్‌స్టాండ్. టుడే ఈజ్ యువర్ బర్త్‌డే. మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్. ఐ థింక్ దిసీజ్ ది ఎప్రాప్రియేట్ డే టు ఇన్ఫార్మ్ యు. మే యువర్ విష్ ఆఫ్ తెలంగాణ స్టేట్ మే కమ్ ట్రూ. అయామ్ విత్ యూ' అన్నారు. దాంతో ఇక్కడ 11మాసాల పాటు మావాళ్లు మంత్రులుగా కొనసాగిన సమయంలో భూములపై మీ కథనాలు వచ్చాయి. తర్వాత మేం పదవులకు రాజీనామా చేసి యూపీఏ నుంచి బయటికొచ్చాం. కరీంనగర్ ఉపఎన్నిక వచ్చింది. కాంగ్రెస్‌నాయకులు ఛాలెంజ్‌లు చేశారు. మేం ప్రతిఘటించాం. 14 రోజులు అసెంబ్లీని

‘రాఘవులు ఫ్రాంక్‌గా ఉన్నట్లు కనిపించరు’ అంటారు నారాయణ.
‘మీడియా కనిపిస్తే చాలు. నారాయణకు కొంచెం ఒళ్లూపై తెలియదు’
అని రాఘవులు చమక్కుమనిపిస్తారు.
అనుకోకుండా కమ్యూనిస్టునయ్యాననే నారాయణ. కుటుంబ నేపథ్యం వల్లే కమ్యూనిజం
అబ్బిందనే రాఘవులు తెలుగు రాష్ట్రాల్లో రెండు కమ్యూనిస్టు పార్టీలకు పెద్ద దిక్కులు

# రాఘవులు, నారాయణ

---

ఆర్కే : రాఘవులుగారూ, మీరు చాలా సీరియస్‌గా మాట్లాడతారు. కానీ ఎప్పుడూ నవ్వుతుంటారు. అదెలా సాధ్యం?

రాఘవులు : మన ఆక్రోశాన్ని, కోపాన్ని, ఆవేశాన్ని హావభావాల ద్వారా ప్రకటిస్తేనే పనులవుతాయని లేదు. చాలా అనుభవాల తర్వాత ఇది తెలుసుకున్నా.

ఆర్కే : మీ కుటుంబ నేపథ్యం ఏంటి?

రాఘవులు : మాది వ్యవసాయ కుటుంబం. మాది ప్రకాశం జిల్లా కందుకూరు మండలం పెదమోపాడు. ముగ్గురు అన్నదమ్ములం. నాన్న జాతీయోద్యమంలో పాల్గొన్న కాంగ్రెస్‌నేత. మాకు చాలా స్వేచ్ఛనిచ్చేవారు. పొర పాటున మేం తప్పుచేసినా కోప్పడ లేదు. అదే మాకూ వచ్చింది. పెద్దన్నయ్య వ్యవసాయం. రెండో అన్న ఎంబీబీఎస్ చదివి, వ్యవసాయం చేస్తున్నారు. నాకూ వ్యవసాయం అంటే ఆసక్తి. మాది కాస్త ధనిక రైతు కుటుంబమైనా మా అమ్మది కష్టపడే తత్వం. మమ్మల్ని కూడా పనిచేయించేవారు. చేయకపోతే ఒప్పుకునేవారు కారు.

**“మేం అమెరికా విధానాలనే తప్పు.. ఆ దేశాన్ని వ్యతిరేకించం. విద్యావకాశాలను బట్టి పోవడం తప్ప ఇక్కడ అవకాశం ఉంటే అది వేరు.”**

**“సీపీఎం పార్టీ నాయకులుగా అమెరికాను డిస్కరేజ్ చేయాలన్నదే మా విధానం. కిందిస్థాయిలో మా కార్యకర్తలు, సానుభూతిపరులు కొందరు పంపిస్తే వాళ్లని నిరోధించలేం.”**



**ప్రధాని అయ్యే యోగ్యత నాకు లేదు..**
**అప్పటి రాజకీయం సిద్ధాంత పరం..**
**ఇప్పుడంతా రాద్ధాంతం..**
**ప్రజా చైతన్యమే శ్రీరామ రక్ష అంటున్న**

# వెంకయ్యనాయుడు

---

ఆర్కే : మీ ఆరోగ్యం ఎలా ఉంది?

నాయుడు : నేను మాట్లాడినా వేగమే. రాసినా వేగమే. తిన్నా వేగమే. ఏదీ చేసినా వేగమే. నాకు ఇప్పుడు తెలుస్తోంది. డాక్టర్లు కూడా చెప్పారు... మీరు 60 ఏళ్లకే 80 ఏళ్లులా తిరిగేశారు... శరీరం అలసిపోయి ఉంది... జాగ్రత్తలు తీసుకోండి అని.. నాకు కూడా అనిపిస్తోంది. ఈ దేశంలో నేను తిరగని జిల్లా లేదు. రాజకీయంలో రెస్టు సాధ్యం కాదు.. సమయాన్ని క్రమబద్ధం చేసుకోవాలంతే..

ఆర్కే : మీకు ఈ వాక్ ప్రవాహం ఎలా అబ్బింది?

నాయుడు : ఏబీవీపీలో ఉన్నప్పుడు మా గురువు దుర్గాప్రసాద్ నన్ను బాగా ప్రోత్సహించారు. జనసంఘ్ నాయకుడు జగన్నాథ్‌రావు జోషి ఉపన్యాసం విన్నాను. ఆయనంత వేగంగా మాట్లాడే నాయకుడు దేశంలో ఎవరూ లేరు. ఆయన శైలి, బాణి చూసి మొదట్లో నేర్చుకున్నాను. అప్పటి నుంచి అలవాటైపోయింది.

ఆర్కే : సంధికాలంలో రాజకీయాల్లోకి వచ్చారు.. రెండు తరాల మధ్య తేడా ఏమిటి?

నాయుడు : అప్పటి రాజకీయం సిద్ధాంతం... ఇప్పుడు రాద్ధాంతం... సిద్ధాంతపరమైన రాజకీయాలు తగ్గిపోయాయి. అధికార పక్షానికి సహనం అవసరం. విలువలు తరిగిపోయాయి.. ధనప్రవాహం పెరిగిపోయింది. రాజకీయం నిజానికి ఒక మిషన్... కానీ, ఇవాళ అది కమీషన్ అయిపోయింది. అర్థం లేని విమర్శలు చేయడం, అధికార పక్షం ఎదురు దాడి చేయడం, పత్రికల గొంతు నొక్కేయడం ఇప్పుడున్న పరిస్థితులు. మా మాటల్లో వ్యక్తిగత ద్వేషం ఉండేది కాదు. అందుకే అవతలి వ్యక్తులు కూడా దానిని పాజిటివ్‌గా తీసుకునేవారు.

ఆర్కే : వ్యక్తుల ప్రాధాన్యత పెరిగితే పార్టీల ప్రాబల్యం తగ్గే ప్రమాద ముంది కదా?

నాయుడు : వారసత్వాలు పెరిగిపోయాయి. నేను ఈ రోజు వరకూ ఎవరికీ పాదాభి వందనం చేయలేదు. ఎంతో మహోన్నతంగా భావించే వాజపేయి, అద్వానీలకు కూడా నేను పాదాభివందనం

**నేటి పరిస్థితులన్నింటికీ ప్రజా చైతన్యమే శ్రీరామరక్ష... ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలి.**

## లోక్‌పాల్‌తో పాటే లోకాయుక్తా బలపడాలి. వ్యక్తుల కోసం వ్యవస్థలను నాశనం చేయవద్దు. ప్రజలను గొర్రెల్లా కాదు.. మనుషుల్లా చూడండి. అమ్మాయిలతో మాట్లాడటమంటేనే భయం. ఎన్టీఆర్ పదవీచ్యుతి సంఘటనతో బాధ పడ్డానంటున్న

# జయప్రకాష్ నారాయణ

---

ఆర్కే : లోక్‌సత్తా పార్టీ పెట్టాక ఆశనిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారా?

జేపీ : మొదట్లో చాలా ఉద్వేగంగా ఉండేది. మన దేశంలో రాజకీయ సంస్థ పెట్టి నడపడం అంత సులభం కాదు. కానీ తప్పదు. రాజకీయం తీరు మార్చి, దీనికో కొత్త అర్థాన్నివ్వాలి. మంచివారికి, నిజాయతీపరులకు అవకాశం ఇవ్వాలనుకున్న తర్వాత గత్యంతరం లేదనుకుని బాధతోనే ఆ నిర్ణయం తీసుకున్నా. మధ్యతరగతి వాళ్లు ఇంట్లో కూర్చుని రాజకీయాలను తిట్టుకోవడం మానాలి. ఓట్లు వేయడం, రాజకీయాల గురించి పట్టించుకోవడం, త్యాగాలకు సిద్ధపడటం.. ఇవన్నీ చేయాలి.

ఆర్కే : మీకు, మీ పార్టీకి నిజాయతీపరులన్న ముద్ర బాగా ఉంది. చిరంజీవికి విపరీతమైన కరిష్మా ఉంది. అయినా ఇద్దరినీ ఓటర్లు కాదనడానికి కారణం ఏంటి?

జేపీ : మన ఎన్నికల వ్యవస్థే. ఇదే ఫ్రాన్సు/జర్మనీ అయితే ఇది సరిపోయేది. మనకేసిన ఓట్ల వల్ల సీట్లు వస్తాయనుకుంటే కచ్చితంగా ఓట్లు వేయడానికి చాలామంది వచ్చేవారు. వ్యవస్థ బాగుంటే మూడో

**నాకు ఎవరి మీదా ద్వేషం లేదు.. ప్రేమా లేదు. చిరంజీవి చాలామంది చేయలేని పని చేశారు. వ్యవస్థను బాగుచేయడానికి ఒక ప్రయత్నం చేశారు. విఫలం అయ్యారని కూడా అనక్కర్లేదు. అసలు సీఎం అయ్యాక ఏం చేయాలో కూడా తెలియకుండానే సీఎం అయిపోవాలనుకోవడం తప్పు. జనాన్ని డబ్బు పెట్టి తీసుకురావడం, ఆర్భాటంగా సభలు పెట్టడం ఇదంతా వెర్రి. ప్రజలను మనుషుల్లా చూడాలి.. గొర్రెల్లా కాదు.**

